www.prepp.in

Prepp
Your Personal Exams Guide



# తెలుగు / TELUGU

## (తప్పనిసరి) / (COMPULSORY)

| | |
|---|---|
| నిర్ణీత సమయం : **మూడు** గంటలు<br>*Time Allowed : **Three Hours*** | గరిష్ఠ మార్కులు : ***300***<br>*Maximum Marks : **300*** |

---

### ప్రశ్నపత్ర విశేష సూచనలు

**ముందుగా ఈ క్రింది సూచనలన్నింటిని జాగ్రత్తగా చదివి, సమాధానాలను రాయండి :**

తప్పక అన్ని ప్రశ్నలకు సమాధానాలను రాయాలి.

ఒక్కొక్క ప్రశ్నకు/విభాగానికి మార్కులు ఆ ప్రక్కనే నిర్దేశింపబడి ఉంటాయి.

శీర్షికలో ప్రత్యేకంగా సూచింపబడిన స్థలాలలో తప్ప – అన్ని ప్రశ్నలకు సమాధానాలు **తెలుగులోనే (తెలుగు లిపిలోనే)** రాయాలి.

ప్రశ్నల వద్ద నిర్దేశించిన పదాల సంఖ్యను పాటింపక ఎక్కువ రాసినా, తక్కువ రాసినా, ఉక్త పరిమితికంటే హెచ్చుతగ్గులున్నా, మార్కులను తగ్గించటం జరుగవచ్చును.

ఈ లఘుపుస్తకంలో ఏదైనా ప్రశ్నకు, విభాగానికి సమాధానం రాయనప్పుడు ఖాళీ స్థలాన్ని విడిచిపెట్టక, ఆ చోట స్పష్టంగా కొట్టివేయాలి.

### Question Paper Specific Instructions

***Please read each of the following instructions carefully before attempting questions :***

*All questions are to be attempted.*

*The number of marks carried by a question / part is indicated against it.*

*Answers must be written in **TELUGU (Telugu script)** unless otherwise directed in the question.*

*Word limit in questions, wherever specified, should be adhered to and if answered in much longer or shorter than the prescribed length, marks may be deducted.*

*Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.*

---

www.prepp.in

**Q1. ఈ క్రింది అంశాలలో ఏదైనా ఒకదానిని గురించి సుమారు ఆరువందల (600) పదాలలో వ్యాసరచన చేయండి :** *100*

(a) సృజనాత్మకతను పెంపొందించే విద్య యొక్క ఆవశ్యకత.

(b) భారతదేశంలో వన్యప్రాణిరక్షణ విషయమై ఎదురయ్యే సమస్యలు.

(c) యువతీయువకుల మానసికావస్థపై చలనచిత్రాల ప్రభావం.

(d) దివ్యాంగులకు సాధికారతను సమకూర్చటం.

**Q2. ఈ క్రింది గద్య భాగాన్ని శ్రద్ధగా చదివి, దిగువ ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానాలను స్పష్టంగా వ్రాయండి :** *12×5=60*

కొన్ని వేల సంవత్సరాల క్రితం వరకు మానవుడు భూమిపై ఒక వేటగాడుగా మాత్రమే ఉండేవాడు. క్రొత్తరాతియుగం నాటికి గాని వ్యవసాయంలో స్థిరపడలేదు. భూమిని దున్నటం నేర్చుకొన్నాక ఆహారవసతికోసం దూరతీరాలకు తిరగవలసిరాకుండా ఉన్నచోటనే అధిక దిగుబడి సాధ్యమయింది. వ్యవసాయ పద్ధతులను మెరుగుపరచుకొంటూ మునుపటి కంటె మేలైన అధిక దిగుబడిని సాధింపగలుగు తున్నాడు. ఇక సముద్రం విషయానికి వస్తే అతనింకా పూర్తిగా వేటగాడే. చేపలను, ఇతర జలప్రాణులను పట్టకోవటమే గాని వాటి పెరుగుదలకు, ఎల్లకాలం సరఫరా కొనసాగేందుకు అతను చేస్తున్నదేమీ లేదు. ఈ నాటి దాకా జలగర్భంలో సాగుతున్న అతని వేట ఎంతో అధిక పోషక విలువలను కలిగిన నత్రజని మిశ్రమాలను (ప్రొటీన్లను) అందిస్తున్నది. అతను భూవ్యవసాయం నుంచి పొందే ప్రొటీన్లను ఇది పరిపూరకంగా ఉంటున్నది. కానీ ప్రపంచ జనాభాలో పెరుగుదలకు మనిషికి చాలా ప్రోటీన్ అవసరమవుతుంది. ఎందుకంటే దాని సరఫరా అపారమైనది కాని తరగనిది కాదు, కొన్నిరకాల సముద్ర వ్యవసాయం ద్వారా తగిన సామాగ్రిని నిర్వహించడనికి మనిషి చర్యలు తీసుకోకపోతే తప్ప అది అయిపోయే ప్రమాదం ఉంది.

ఈ చేపల పెంపకం చేపలను పెంచే చెరువులలో, ఇతర జలాశయాలలో, మరీ ప్రత్యేకించి జలవిద్యుత్తు ప్రాజెక్టులకై ఆనకట్టలను నిర్మించినప్పుడు ఏర్పాటు చేసిన కృత్రిమ సరస్సులలో ఒక లఘుపరిశ్రమగా ఇప్పటికే విజయవంతంగా

www.prepp.in
Prepp
Your Personal Exams Guide

కొనసాగుతున్నది. వ్యవసాయ శాఖాధికారుల తోడ్పాటు వల్ల, పర్యవేక్షణ మూలాన గ్రామీణ జనావాసాలలోని తాజా నీటివసతి ఉన్న చేపల చెరువుల ద్వారా దిగుబడులు పెరిగి ప్రొటీన్ల సరఫరాను ఇతోధికంగా చేయడం జరిగింది.

చేపలకు జీవనాధారమైన చెరువులను పిల్ల చేపలతో నింపిన తర్వాత వాటి పెరుగుదలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించి, తగినంత ఆహారం అందేట్లు చూడటం చాలా సులభమవుతుంది. నీటి ఉపరితలాన తేలియాడే సూక్ష్మజీవులు, నాచు, మొక్కలు వంటివి ఆ పోషణకు ముఖ్యాధారాలు. చిన్నచేపలు వీటితో కలిసి జీవిస్తూ పెద్దచేపలకు ఆహారమవుతాయి. సూక్ష్మజీవుల పెరుగుదల నీటిలోని కొన్ని ఖనిజాల ఉనికిపై ఆధారపడి ఉండటం వల్ల ఎరువులను వేయటం ద్వారా వాటిని పెంపొందింపవచ్చును.

ఏమైతే నేమి, సముద్రజలాలలో చేపల పెంపకం ఆచరణ సాధ్యమూ, లాభదాయకమూ కావాలంటే ముందుగా అనేక సమస్యలను పరిష్కరించుకోవలసి ఉంటుంది. ఉదాహరణకు సముద్రంలోని ఒక చోట మాత్రం చేపల పెంపకానికి వీలు చేసుకోవాలంటే సముద్రపు కెరటాలు ఆ వేసిన ఎరువునంతటినీ ఏ ఉత్పత్తీ సాధ్యం కాని మైళ్ళకు మైళ్ళ దూరానికి చెల్లాచెదరు చేస్తాయి ఒకవేళ చేపలను పెంచేవారు ఈ ఎరువు చల్లటాన్ని ఒక నిర్దిష్ట ప్రాంతానికే పరిమితం చేయగలిగినా, చేపల పెంపకం కోసం వేసిన ఎరువును కేవలం 'తన' ప్రాంతంలోని చేపలు మాత్రమే అందుకొనే మార్గాలకై అన్వేషింపవలసి ఉంటుంది. తను పెట్టిన పెట్టుబడి అధికశాతం లాభాలను ఆర్జించాలంటే ఒక్క తన ప్రాంతంలోని చేపలకు మాత్రమే తాను వేసిన పోషకాహారం అందే ఉపాయమేమిటో కనుక్కోవాలి. సముద్రాహారానికై 'తన' చేపలతోపాటు వంతుకు వచ్చే తన కెందుకూ పనికిరాని కలుపుమొక్కల వంటి జలప్రాణులను లేకుండా చేయటం అందుకు ఆవశ్యకమవుతుంది.

భూతలాన మూడు వంతులకు పైగా వ్యాపించి ఉండే సముద్రము యొక్క వైశాల్యం దృష్ట్యా ఈ సమస్యలను పరిష్కరించటం సులభమేమీ కాదు. సరస్సులు, కొన్ని చెరువులలో వలెగాక సముద్రపు నీటిలో కెరటాల ఆటు పోటులుంటాయి. బహుశః ఈ సమస్యలన్నింటినీ పరిష్కరింపగల మేమో రానున్న కనుచూపుమేర

www.prepp.in

Prepp
Your Personal Exams Guide

కాలంలో మానవుడు అన్ని ఖండాలలోనూ లోతు తక్కువగా ఉండే నీటి వద్ద ఒక లఘుపరిశ్రమగా చేపల పెంపకాన్ని మొదలు పెట్టవచ్చును. అప్పుడతను తాను పెంచదలిచిన ప్రత్యేక జాతుల చేపలతో మాత్రమే ఆ ప్రాంతాన్ని నింపి, తన పెంపుడు చేపలను ఆహారవసతిని తగ్గించే జలప్రాణులను కలుపుమొక్కల్లాగా ఏరివేసి, ఆవశ్యకమైనప్పుడు ఎరువులు వేసి, ఏపుగా పెరిగిన చేపలను కైవసం చేసుకోగలడు.

(a) వేట కంటె వ్యవసాయానికి గల ప్రయోజనంతో పాటు రానున్న కాలంలో సముద్రపు సేద్యం ఎందుకు ఆవశ్యక మౌతుందో వివరించండి. 12

(b) చేపల పెంపకంలో ఎరువుల పాత్ర ఏమిటి ? 12

(c) సముద్రంలోని ఏ ప్రాతంలో చేపల పెంపకాన్ని మొదలు పెట్టవచ్చు ? 12

(d) 'కలుపు ఏరివేయటం' అంటే మీకేమని అర్థమయిందో చెప్పండి. 12

(e) రానున్న కాలంలో సముద్ర సేద్యపుసమస్యలను ఏ విధంగా పరిష్కరించాలి ? 12

**Q3. ఈ క్రింది ప్రస్తావికను మీ సొంత మాటలలో మూడవ వంతు పరిమాణానికి కుదించండి. దీనికి శీర్షిక అవసరం లేదు.** 60

భారత దేశంలోని గ్రామీణ ప్రజానీకం చాలా కాలంగా ఎదురుచూస్తున్న సమన్యాయ్యాన్ని, సర్వజనులకు అభివృద్ధిని సాధించాలంటే మౌలిక సదుపాయాల సర్వాంగీణ ప్రగతి ద్వారా వారి సామాజిక – ఆర్థిక పరిస్థితులను, జీవన ప్రమాణాలను మెరుగుపరుపవలసి ఉన్నది. ఈ మౌలిక సదుపాయాల ఏర్పాటులో త్రాగునీటి వసతి ఒక ముఖ్యమైన అంశం. నీరు నిస్సందేహంగా అందరికీ అవసరమైన ముఖ్యవస్తువు. నీటి వనరుల మౌలిక సదుపాయాలను సమకూరుస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఇతోధింగా ప్రభుత్వ పెట్టుబడి అవసరం. జల సంక్షేమాన్ని సాధించిన జాతి పౌరులందరికీ సురక్షితమైన త్రాగునీటిని అందించటమే గాక ఆరోగ్యవంతమూ, ఆర్థిక పురోగమనశీలమూ అయిన ప్రజానీకాన్ని రూపొందింపగలుగుతుంది. అయితే, అతి విస్తృతమైన దేశ గ్రామీణ ప్రజా త్రాగునీటి ఆవశ్యకతను తీర్చాలంటే – దేశంలో త్రాగునీటి సరఫరా సౌకర్యం తగినంతగా లేకపోవటం వల్ల, సామాజిక ఆర్థికాభివృద్ధిలోని రేటు

Prepp
Your Personal Exams Guide

తక్కువగా ఉండటం విద్యా సౌకర్యాల లేమి, నీటి సరఫరా వాడకాలను గురించి సరిగా తెలియకపోవటం వంటి కారణాల వల్ల ఇదొక కఠోరసమస్యగా మారింది.

ప్రజల ఆరోగ్యాభివృద్ధి నిమిత్తం ఆరోగ్యకరమైన త్రాగునీటి పంపిణీ దేశంలోని ఆయా రాష్ట్రాల తప్పనిసరి బాధ్యత అని మన రాజ్యాంగంలోని 47-వ అంశం నిర్దేశించింది. వందకోట్లకు పైబడిన జనాభాలో వ్యాధుల, మృత్యుబాధల దుర్ఘటనలను తగ్గించి ఆరోగ్య సంక్షేమాన్ని సాధించాలంటే పరిశుద్ధమైన త్రాగునీటి సరఫరా అత్యావశ్యకం.

నీటి వనరుల సక్రమ నిర్వహణ వల్ల, పరిసరాల శుభ్రత మూలాన మౌలిక సదుపాయాలను అందరికీ అందించటం సాధ్యమై దేశంలో క్రమక్రమాభివృద్ధి జరుగుతుంది. భద్రమైన త్రాగునీటిని అందించాలన్న ప్రయత్నంలో 'ఎటువంటి అవరోధాన్నైనా లెక్కచేయకుండా' కృషిచేయాలని ఈ యేడాది మార్చి 22వ తేదిన 'ప్రపంచ నీటి దినోత్సవం' పాటింపబడింది.

గ్రామీణ జనాభాకు త్రాగునీటిని అందించేందుకు ప్రభుత్వం పరిపరివిధాల కృషిచేస్తున్నది. ఈ రంగంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడు గణనీయమైన పథకాలను ప్రవేశపెట్టింది. నీటి సరఫరా, వనరుల నిర్వహణ మొదలైన సమస్యలపై దృష్టిసారించి గ్రామీణ నీటి సరఫరా పథకాల రూపకల్పనకు, భూగర్భ జలాలను మళ్ళీ సమీకరించే పథకాలకు నిధులను సమకూర్చింది. గ్రామీణ ప్రాంతాలలో భద్రమైన త్రాగునీటిని నిరంతరం అందించేందుకు తీసికొన్న ముఖ్యమైన చర్యలలో వాననీటి సేద్యం ఒకటి. పెద్ద ఇంకుడు గుంతల నిర్మాణానికి, వాననీటి సాగుద్వారా జలసంరక్షణకు ప్రభుత్వం ఒక బృహత్ప్రణాళికను రూపొందించే ప్రయత్నంలో ఉన్నది. ఈ ప్రయత్నంలో మన ప్రాచీన సాంప్రదాయిక విజ్ఞానవివేకాల ద్వారా స్ఫూర్తిని పొంది విజయాన్ని సాధించిన వారెందరో ఉన్నారు. 2001 లో తమిళనాడు ప్రభుత్వం ప్రతిగృ హాంగణంలోనూ వాననీటిని నిల్పచేయటానికై ఇంకుడు గుంటలు తప్పనిసరిగా ఉండితీరాలని ఆదేశించింది బెంగళూరు, పుణే నగరాలలో గృహ సంక్షేమ సంఘాల వారు వాననీటి పరిరక్షణకు చర్యలను చేపట్టసాగారు. తక్కిన రాష్ట్రాలలోనూ ఇటువంటి ఉద్యమాలనేకం ఉన్నాయి.

భూగర్భ జలాలను అత్యధికంగా దుర్వినియోగ పరచటం మనదేశంలో ఒక ఆందోళన కరమైన సమస్యగా మారింది. రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని నియంత్రించేందుకు తగిన వ్యవస్థను ఏర్పాటు చేయాలి. తీవ్రబాధిత ప్రాంతాలలో లెక్క లేకుండా బావులను తవ్వటాన్ని నియంత్రించాలి. త్రాగునీటి పంపిణీ పథకాలను సక్రమంగా నిర్వహించేందుకు పంచాయతీ రాజ్ సంస్థలు చొరవతో పాల్గొనాలి. గ్రామీణులు, ఎన్ .జి.ఓ. లు ప్రభుత్వంతోపాటు భాగస్వామ్యాన్ని వహించి నిధుల సక్రమ వినియోగంలో బాధ్యతను వహించటం వల్ల చాలా లాభం జరుగుతోంది. గ్రామ ప్రాంతాలలో త్రాగునీటి సౌకర్యాన్ని మరింతగా అందుబాటులోకి తేవాలంటే నీటి వనరుల సంరక్షణ నీటి యొక్క సద్వినియోగంతో పాటు ఈ ప్రయత్నంలో ప్రజలందరి తోడ్పాటు ఎంతో అవసరమని గుర్తుంచుకోవాలి.

ప్రజానీకమంతా పాలుపంచుకోవటం వల్ల పథకాలను, ప్రాజెక్టులను సక్రమంగా అమలుచేయటం, వనరులను నిర్వహించటం జరిగి అది ఆర్థికంగా లాభదాయకం కాగలుగుతుంది. ప్రజల అంకిత భావం వల్ల ప్రవేశపెట్టిన వ్యవస్థకు దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరుతాయి. త్రాగునీటి పరిసరాలలో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించటమే గాక నీటిని సేకరించటం, తగిన రీతిని నిల్వ ఉంచటం మొదలైన బాధ్యతలను ప్రజలందరూ వహించటం వల్ల నీటి సంపాదన, నీటిని పాడుకాకుండా కాపాడటం, నీటి వినియోగం వంటివి కలుషితం కాకుండా ఉంటాయి.

ఈ పథకాలన్నింటినీ విజయ వంతంగా అమలు చేయాలంటే గ్రామప్రజలందరూ పంచాయితీ రాజ్ సంస్థల ద్వారా, స్వయం సేవక బృందాలు, సహకార సంఘాల ద్వారా చురుకుగా పాల్గొని, దీక్షతో కృషిచేసి దీర్ఘకాలిక సత్ఫలితాలను సాధించి 2030 నాటికల్లా 'ఇంటింటా నీరు' అన్న ఆదర్శాన్ని నిజంచేయాలి. *(438 పదాలు)*

**Q4. ఈ క్రింది తెలుగువచనాన్ని ఆంగ్లంలోనికి అనువదించండి :** *20*

తనకేసి తాను చూసుకొన్నప్పుడు వ్యక్తి తనను తానుపొరపాటుగా అంచనా వేసుకోవటం జరుగుతుంది. అతను తన సత్సంకల్పాలను మాత్రమే సమీక్షించుకొంటాడు. సత్సంకల్పాలు చాలా మందికి ఉండటం వల్ల వారు తాము చేస్తున్నదల్లా సత్ఫలితాలను సాధించిపెడుతుందనే నిర్ణయానికి వస్తారు. బహుశః సత్సంకల్పానుసారమే నడుచుకోవాలను కొన్నా, తద్విరుద్ధాచరణకు పాల్పడినప్పుడు అతను తన చర్యలలోని గుణదోషాలను నిష్పాక్షికంగా నిర్ణయింపగలగటం చాలా కష్టం. చాలా మంది ఉద్యోగానికి పనిచేసే ఉద్దేశంతోనే వస్తారు. వారిలో ఎంతో మంది తమకు అనువైన తీరున పనిచేసి సాయంవేళకు ఒక సంతృప్తిభావంతో ఇంటికి బయలు దేరుతారు. వారు తాము చేసిన పనిని గాక, తాము చేయాలనుకొన్న పనిని మాత్రమే అంచనా వేస్తారు. ఒక వ్యక్తి తన పనిని సకాలంలో నెరవేర్చాలన్న సదుద్దేశంతోనే పని చేసినందువల్ల, ఆలస్యాలు జరిగినట్లయితే, తన శక్తికి మించిన కారణాల వల్ల ఆ విధంగా జరిగినదని అనుకొంటాడు. ఆలస్యం చేయాలన్న ఉద్దేశం అతనికి లేదు. అయితే అతని అకర్మణ్యత్వం (పని చేయకపోవటం) వల్ల ఆలస్యం జరిగినట్లయితే, అది ఉద్దేశపూర్వకం కాదా ?

సమస్యేమిటంటే, మనము జీవితాన్ని జీవించ కుండ, దాని తర్జన భర్జనలతో కాలయాపన చేస్తుంటాము. తమ వైఫల్యాలకు కారణాలను, వాటి పరిణామాలను ఎంతగా తరచిచూసినా, ఆ అనుభవంతో మళ్ళీ అటువంటివి జరగకుండా ఉండే నేర్పును మాత్రం సాధించలేకపోతాము. కష్టాలు, సమస్యల రూపంలో భగవంతుడు మనకు పరిణతిని సాధించే అవకాశాన్ని ఇస్తాడు. కనుక మీ ఆశయాలు, స్వప్నాలు, లక్ష్యాలు నెరవేరనప్పుడు కుప్పకూలిన పరిణామాలను నెమరు వేసుకొని, ఆ వైఫల్యాలలో దాగివున్న సువర్ణావకాశాన్ని చేజిక్కించుకొనేందుకు ప్రయత్నించండి.

ప్రజలను మానసికాందోళన (డిప్రెషన్) నుంచి తప్పించి వారి శక్తియుక్తులు పెంపొందేట్లు ప్రేరణనివ్వటం ఒక గొప్ప సవాలే. నాయకుడెప్పుడూ కార్యనిరోధక శక్తికీ, కార్యాచరణ శక్తికీ మధ్య ఒక సమతౌల్యాన్ని అపేక్షిస్తాడు.

www.prepp.in

Prepp
Your Personal Exams Guide

**Q5.** ఈ క్రింది ఖండికను ఇంగ్లీసు నుండి తెలుగులో అనువదించండి : *20*

Freedom has assuredly given us a new status and new opportunities. But it also implies that we should discard selfishness, laziness and all narrowness of outlook. Our freedom suggests toil and the creation of new values for old ones. We should so discipline ourselves as to be able to discharge our responsibilities satisfactorily. If there is any one thing that needs to be stressed, it is that we should put in action our full capacity, each one of us in productive effort — each one of us in his own sphere, however humble. Work, unceasing work, should now be our watchword. Work is wealth, and service is happiness. The greatest crime today is idleness. If we root out idleness, all our difficulties, including even conflicts, will gradually disappear. Whether as constable or high official of the state, whether as businessmen or industrialist, artisan or farmer, each one is discharging the obligation to the state, and making a contribution to the welfare of the country. Honest work is the anchor to which we should cling if we want to be saved from danger or difficulty. It is the fundamental law of progress.

**Q6.** **(a)** ఈ క్రింది వాటిని మీసొంత వాక్యాలలో ప్రయోగించండి : *2×5=10*

(i) కనువిప్పు *2*

(ii) గీటురాయి *2*

(iii) అంగిటిముల్లు *2*

(iv) ధ్వజమెత్తు *2*

(v) నరంలేని నాలుక *2*

**(b)** ఈ క్రింది వాటికి సమానార్థక పదాలను వ్రాయండి : *2×5=10*

(i) ఓడ *2*

(ii) గుంపు *2*

(iii) జంట *2*

(iv) నెర్పరి *2*

(v) బంగారము *2*

www.prepp.in

Prepp
Your Personal Exams Guide

(c) **ఈ క్రింది వాటికి వ్యతిరేకార్థ పదాలను వ్రాయండి :** *2×5=10*

(i) సశేషము *2*

(ii) భిన్నత్వము *2*

(iii) నవీనము *2*

(iv) ప్రవృత్తి *2*

(v) వైరము *2*

(d) **ఈ క్రింది పదాలలోని తప్పులను సరిచేయండి :** *2×5=10*

(i) సద్మృశులు *2*

(ii) భేతాళుడు *2*

(iii) భీష్మేకాదశి *2*

(iv) శాశ్వితము *2*

(v) ఆనందభాష్పములు *2*